ఈనాడు
epaper.eenadu.net

# భారతీయత ప్రతిబింబించేలా కార్యక్రమాలు ఉండాలి

## ● కేంద్ర పర్యాటక శాఖ మంత్రి

ఈనాడు, దిల్లీ: జీ-20 సమావేశాల సందర్భంగా నిర్వహించే ప్రతి కార్యక్రమంలోనూ భారతీయత ప్రతిబింబించాలని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. జీ-20 సమావేశాల సమయంలో నిర్వహించాల్సిన సాంస్కృతిక కార్యక్రమాలపై తన పరిధిలోని పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖల అధికారులతో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. సమావేశాలు జరిగే ప్రాంతాల్లో చేపట్టనున్న వివిధ కార్యక్రమాలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు కేంద్రమంత్రి సూచించారు. సమీక్షలో జీ-20 షెర్పా (కార్యక్రమ సన్నాహక కర్త) అమితాబ్ కాంత్, ఈశాన్య రాష్ట్రాల వ్యవహారాల శాఖ కార్యదర్శి లోక్ రంజన్ తదితరులు పాల్గొన్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి

Date : 05/01/2023 EditionName : GREATER HYDERABAD PageNo :

వార్త

Google Play

INSTALL

OFF ON

ి 2023

## జి-20 సమావేశాల సన్నద్ధతపై

# మంత్రి కిషన్‌రెడ్డి సమీక్ష

### ప్రజల భాగస్వామ్యం ఉండేలా కార్యక్రమం నిర్వహణ జరగాలి
### సమావేశానికి హాజరైన కోఆర్డినేటర్
### అమితాబ్‌కాంత్, సచివాలయ అధికారులు

**ైదరాబాద్, జనవరి 4 ప్రభాతవార్త:** ప్రతిష్ఠాత్మకమైన జి-20 సమావేశాలకు
ృత్వం వహిస్తున్న భారతదేశం అందుకు తగ్గట్లుగానే ఈ సమావేశాల
ర్వహణకు ప్రత్యేకమైన కార్యాచరణతో ముందుకెళ్తోంది. ఇందులో భాగంగా
ంద్ర సంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ కిషన్‌రెడ్డి, తన
రిధిలోని మూడుమంత్రిత్వ శాఖల్లో జి-20 సమావేశాల సన్నద్ధతపై బుధవారం
మీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జి-20 షెర్పా అమితాబ్
ంత్ సచివాలయం అధికారులు, మూడు మంత్రిత్వశాఖల కార్యదర్శులు
న్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో భాగంగా జి-20
శాలకు ప్రతినిధులు, అధికారులు పాల్గొనే వర్కింగ్ గ్రూప్స్ సమావేశాలు జరిగే
ంతాలు, ఆ ప్రాంతాల్లో జరుగుతున్నఏర్పాట్లు, ఆ కేంద్రాల వద్ద సాంస్కృతిక
ఖ ఆధ్వర్యంలో భారతీయ సంస్కృతి- సంప్రదాయాలను ప్రతిబింబిచే వివిధ
ర్యక్రమాల నిర్వహణ, తదితర అంశాలకు సంబంధించి అధికారులు



ప్రజెంటేషన్ ద్వారా కేంద్ర మంత్రికి వివరించారు.

అటు పర్యాటక శాఖ అధికారులు కూడా వర్కింగ్ గ్రూప్ సమావేశాలు జరిగే ప్రాంతాల్లో అతిథుల కోసం చేపడుతున్న ప్రత్యేక ఏర్పాట్లు, దేశీయ, అంతర్జాతీయ పర్యాటకాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో చేస్తున్న ఏర్పాట్లను వివరించారు. జి-20 సమావేశాల మొదటి విడత కార్యక్రమాలు జరుగుతున్న ఈశాన్య రాష్ట్రాల్లో ఈ దిశగా చేపడుతున్న ఏర్పాట్లపై కూడా అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈశాన్య రాష్ట్రాల ప్రతినిధులు కూడా తమ రాష్ట్రాల్లో సన్నద్ధతతను సమావేశంలో వివరిం చారు. అనంతరం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈశాన్య రాష్ట్రాల్లో పర్యాటకం, అక్కడి సాంస్కృతిక వైవిధ్యతతకు అవసరమైన గుర్తింపు అందించేందుకు జి-20 సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సాంస్కృతిక పర్యాటక శాఖలకు సంబంధించిన, ఈశాన్య రాష్ట్రాల్లో జరుగుతున్న జి-20 సమావేశాల్లో ప్రజల భాగస్వామ్యం విషయంలో ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆధునిక వసతులతో పాటు ప్రతిచోట భారతీయత ప్రతిబింబించేలా కార్యక్రమాలు ఉండాలన్నారు.